News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :174 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 11, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# తెలంగాణలోనూ పవర్‌లోకి...

## పార్టీ నిర్మాణంపై చంద్రబాబు ఫోకస్

## త్వరలోనే తెలంగాణ టీడీపీ అధ్యక్షుడ్ని నియమిస్తా

- హైదరాబాదులో తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం
- తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారన్న చంద్రబాబు
- మరో మూడు వారాల్లో సభ్యత్వ నమోదు ఉంటుందని వెల్లడి
- కొన్ని ప్రత్యేక కారణాల వల్ల తెలంగాణలో పోటీ చేయలేకపోయామని వివరణ

**సీకే న్యూస్ హైదరాబాద్ :** హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్ లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ టీడీపీ ముఖ్య నేతలతో నేడు సమావేశం అయ్యారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సభ్యత్వాల పెంపుపై చంద్రబాబు ఈ సమావేశంలో చర్చించారు. గడచిన నాలుగు దశాబ్దాల్లో పార్టీ ఎత్తుపల్లాలు, విజయాలను ప్రస్తావించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ బలోపేతం అంశంపైనా ఈ సమావేశంలో చర్చించారు. తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి చంద్రబాబు వినతులు స్వీకరించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంపై దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లోని క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ నేతలు ముందుకెళ్లాలని సూచించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ నూతన కమిటీల ఏర్పాటుపై చంద్రబాబు సంకేతాలు ఇచ్చారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వచ్చే 15-20 రోజుల్లో సభ్యత్వాల నమోదు ప్రారంభించే అవకాశాలు ఉన్నట్టు సూచనప్రాయంగా తెలిపారు. సభ్యత్వాల నమోదు పూర్తయ్యాకే కమిటీలు ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారని వెల్లడించారు. త్వరలోనే తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిని నియమిస్తానని తెలిపారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా తెలంగాణ ఎన్నిక టీడీపీ పోటీ చేయలేకపోయిందని చంద్రబాబు వివరించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తానని తెలిపారు. కొన్ని కారణాల వల్ల తెలంగాణలో పార్టీ బలహీనపడిందని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



# తెలంగాణలో 'స్టాన్‌ఫర్డ్' శాటిలైట్ సెంటర్

నైపుణ్య, జీవశాస్త్రాల విశ్వవిద్యాలయాల్లో భాగస్వామ్యం
సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానంతో సమ్మతించిన వర్సిటీ
జొయిటిస్ కేపబిలిటీ సెంటర్ విస్తరణకు నిర్ణయం
అమెరికా పర్యటనలో సీఎం భేటీలు


స్టాన్‌ఫర్డ్‌తో భాగస్వామ్యం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుంది. ఇది రాష్ట్ర అభివృద్ధికే కాకుండా యావత్ ప్రపంచంలోని ఆరోగ్యసంరక్షణ రంగంలో కీలకంగా నిలుస్తుంది. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉంది. స్టాన్‌ఫర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచస్థాయి విభాగాలు కలిసి వస్తే నైపుణ్యాభివృద్ధిలో ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది.
అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

**సీకే న్యూస్ హైదరాబాద్ :** అమెరికాలోని ప్రసిద్ధ స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ బయోడిజైన్ శాటిలైట్ సెంటర్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. అమెరికా పర్యటనలో భాగంగా శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇతర ప్రతినిధుల బృందంతో కలిసి కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫర్డ్ వర్సిటీని సందర్శించారు. స్టాన్‌ఫర్డ్ బయోడిజైన్ సెంటర్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న న్యూ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయాల్లో భాగస్వామ్యం కావాలని, ఉమ్మడిగా పరిశోధనలు చేయాలని నిర్ణయించారు. తెలంగాణలో బయోడిజైన్ శాటిలైట్ సెంటర్ ఏర్పాటుపైనా చర్చించారు. తెలంగాణకు తగిన సహకారం అందిస్తామని బయోడిజైన్ విభాగం అధిపతులు అనురాగ్ మైరాల్, జోష్ మేకోవర్ ప్రకటించి, ఆసక్తి వ్యక్తీకరణ లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమ అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

# అనుసంధాన రహదారులకు ప్రణాళిక

అవుటర్, ఆర్ఆర్ఆర్ మధ్య 2,400 కిలోమీటర్ల మేర నిర్మాణం



హైదరాబాద్ అవుటర్ రింగు రోడ్డు, ప్రాంతీయ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) మధ్య 2,300 నుంచి 2,400 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. వాటిని అనుసంధానం చేసేందుకు రహదారి ప్రణాళిక అవసరమని ప్రభుత్వం

వివరాలు 2లో..




# అర్హులందరికీ రేషన్ కార్డులు

- కేబినెట్ సబ్ కమిటీ భేటీలో కీలక అంశాలపై చర్చ
- వైట్ కార్డు ఆదాయ పరిమితిపైనా డిస్కషన్
- ఆరోగ్య శ్రీ కార్డుల జారీకి మార్గదర్శకాల పైనా..

**సీకే న్యూస్ హైదరాబాద్ :** కొత్త రేషన్,హెల్త్ కార్డుల జారీ కోసం ఏర్పా టైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం సెక్రటేరి యట్‌లో జరిగింది. సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి పాల్గొన్నారు. రేషన్ కార్డు, హెల్త్ కార్డులకు అర్హత లు, విధివిధానాలపై చర్చిస్తున్నారు. వార్షికాదాయ పరిమి తమైనే ప్రధానంగా

వివరాలు 2లో..

# ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరుంది.. జల విద్యుత్ ఉత్పత్తి పెంచాలి



- థర్మల్ సెంటర్లలో 17 రోజులకు పరిపడా బొగ్గు నిల్వలుండాలె
- సమాజానికి వెలుగులు ఇచ్చేశాఖలో పనిచేస్తున్నాం
- అందరూ నిబద్ధతో మనసుపెట్టి పనిచేయాలి
- విద్యుత్ శాఖ సీఈలతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

వివరాలు 2లో..

# దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో 9 కేసులు నమోదు!



- వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబ వ్యవహారం రచ్చ రచ్చ
- దువ్వాడ మరో మహిళతో కలిసి ఉంటున్నాడని భార్య ఆరోపణ
- భార్యను ఇంట్లోకి రానివ్వని దువ్వాడ!
- పరస్పరం కేసులు పెట్టుకున్న వైనం

వివరాలు 2లో..



# గోదావరి నదిపై రైల్వే బ్రిడ్జితో పాటు రైల్వే లైన్ నిర్మాణం

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

అనేక రాష్ట్రాల ను కలుపుతూ హౌరా-చెన్నై రైల్వే కారిడార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మొద ట ఈ కారిడార్ ను 3లైన్ల నిర్మాణానాకి ఆమోదం పొందింది. అయితే మొత్తంగా 4లైన్ల నిర్మాణం చేపట్టేందు కు ఈ కారిడార్ సామర్థ్యాన్ని పెంచా లని ఆలోచిస్తున్నామని అశ్వినీ వైష్ణవ్ అ న్నారు. ఈ కారిడార్ లో

వివరాలు 2లో..

# పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



గ్రామాలకు జీవం పోసేలా పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు చేసి గ్రామాల్లోని వాస్తవ పరిస్థితులు తెలుసుకునే ప్రయత్నం చేశానని పేర్కొన్నారు. ఈ చర్చల అనంతరం గ్రామసభల నిర్వహణ, జల్ జీవన్ మిషన్ నిధుల వ్యయంపై పల్స్ సర్వే, స్వాతంత్ర్య,

వివరాలు 2లో..

# ఈ-పంటలో నమోదైతే ఉచిత పంటల బీమా

ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులు నష్టపోకుండా చర్యలు
వచ్చే రబీ నుంచి 2019కి ముందున్న విధానమే
మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు

వివరాలు 2లో..



**సీకే న్యూస్ హైదరాబాద్ :** ప్రస్తుత ఖరీఫ్ వరకు.. ఈ-పంటలో నమోదైన పంటలన్నింటికీ ప్రభుత్వమే ఉచిత పంటల బీమా కల్పించనుంది. వచ్చే రబీ నుంచి 2019 ముందున్న విధానమే.. అంటే ఎంపిక చేసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా అమలవుతుంది. ఈ మేరకు మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వానికి సిఫారసు చేసింది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చే నాటికే పంటల బీమా అమలుకు వ్యవసాయశాఖ టెండర్లు పిలిచింది. 2024-25, 2025-26 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీకి

# దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారంలో 9 కేసులు నమోదు!

వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం కొన్ని రోజులుగా మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కింది. దువ్వాడ శ్రీనివాస్ మరో మహిళతో కలిసి ఉంటున్నాడంటూ ఆయన భార్య వాణి, కుమార్తె హైందవి మీడియాకెక్కడం తెలిసిందే. తాజాగా దువ్వాడ కుటుంబ వ్యవహారానికి సంబంధించి టెక్కలి పోలీస్ స్టేష్ లో 9 కేసులు నమోదయ్యాయి. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, భార్య వాణి, కుమార్తె హైందవిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. దువ్వాడ శ్రీనివాస్.... తన భార్య వాణి, కుమార్తె హైందవిపై ఫిర్యాదు చేయగా.... వారు కూడా దువ్వాడపై ఫిర్యాదు చేశారు. ఇప్పటికే టెక్కలిలోని దువ్వాడ నివాసం వద్ద పోలీసులు మోహరించారు. కాగా, గత అర్ధరాత్రి దువ్వాడ ఇంటి వద్ద హైడ్రామా నెలకొంది. గత రెండ్రోజులుగా భార్య వాణిని, కుమార్తె హైందవిని ఇంట్లోకి వచ్చేందుకు ఎమ్మెల్సీ దువ్వాడ అనుమతించడంలేదు. నిన్న రాత్రి 9 గంటల వరకు వాణి, హైందవి మూసి ఉంచిన గేట్ల వద్ద ఎదురుచూసి అక్కడ్నించి వెళ్లిపోయారు. గంట తర్వాత వారు మళ్లీ అక్కడికి రాగా, ఓ గేటు తెరిచి ఉంచడంతో వారిద్దరూ ఇంట్లోకి ప్రవేశించారు. అయితే, ఎమ్మెల్సీ దువ్వాడ తీవ్ర ఆగ్రహంతో వారిపై దాడికి యత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు ఆయనను అడ్డుకుని లోపలికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దువ్వాడ సోదరుడికి... వాణి, హైందవిలకు మధ్య వాగ్వాదం జరిగింది. "ఆడవాళ్లకు ఉండాల్సిన లక్షణాలే లేవు" అంటూ దువ్వాడ సోదరుడు వ్యాఖ్యానించగా...

"నీకు ఉంది మగవాళ్లకు ఉండాల్సిన లక్షణం!" అంటూ దువ్వాడ భార్య వాణి దెప్పిపొడిచారు. దువ్వాడకు, భార్య వాణికి గత ఏడాది కాలంగా వివాదం నడుస్తోంది. రహదారి పక్కనే కొత్త ఇల్లు నిర్మించుకున్న దువ్వాడ... అందులో మరో మహిళతో కలిసి ఉంటున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## తులం బంగారం దేవుడెరుగు... ఆ లక్ష కూడా ఇవ్వడం లేదు

కాంగ్రెస్ పార్టీ చెప్పిన తులం బంగారం కేవలం మాటలకే పరిమితమైందని... బంగారం మాట దేవుడెరు గు... కనీసం కేసీఆర్ ఇచ్చిన లక్ష రూపాయలు కూడా ఇవ్వడం లేదని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేత, కోతల ప్రభుత్వమని విమర్శించారు. పెన్షన్ పెంపు, రైతుబంధు, తులం బంగారం హామీలు విస్మరించారన్నారు.

పెన్షన్‌దారులకు రెండు నెలలుగా పెన్షనే రావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. డీజిల్‌కు డబ్బుల్లేవని... మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. హాస్టళ్లలో పని చేసే కార్మికులకు కూడా జీతాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరుంది..
# జల విద్యుత్ ఉత్పత్తి పెంచాలి

రాష్ట్రంలోని కృష్ణ, గోదావరి బేస్డ్ ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరుం దని, వర్షపాతా లను దృష్టిలో పెట్టుకొని హైడల్ పవర్ ప్రొడ క్షన్ పెంచాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయన మహాత్మ
జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనపై సీఈలతో సమీక్ష నిర్వహించారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్ లో కనీసం 17 రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలి నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు లేదని తెలిపారు. విద్యుత్ శాఖ అంటే సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామనే దృష్టి ఉండాలన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24 గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ
ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి అన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సల్తానియా, ట్రాన్స్ కో జేఎండీ శ్రీనివాస్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

- మొదటి పేజీ తరువాయి
చర్చ జరిగింది. రాష్ట్రంలో చాలా కాలంగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాది మంది వీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు కార్డుల జారీ కోసం ఇటీవలే ఉత్తమ్ కుమార్ చైర్మన్?గా ముగ్గురు సభ్యుల సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ తొలి సమావేశం కాసేపటి క్రితం ముగిసింది. కొత్త కార్డుల జారీకి దరఖాస్తులు ఎప్పటి నుంచి స్వీకరించేంది.. జారీ ప్రక్రియపై త్వరలో విధివిధానాలను జారీ చేయనున్నారని తెలుస్తోంది.

## గోదావరి నదిపై రైల్వే బ్రిడ్జితో పాటు రైల్వే లైన్ నిర్మాణం

- మొదటి పేజీ తరువాయి
భాగంగా పశ్చిమ బెంగాల్ లోని అసన్ సోల్ నుంచి వరంగల్ వరకు కలిపేలా సరికొత్త కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జునాగఢ్, నవరంగ్ పూర్, మల్కన్ గిరి, పాండురంగాపురం వయా భద్రాచలం రైల్వే లైన్లు ఈ కారిడార్లో భాగంగా ఉంటాయి. రూ.7వేల 383 కోట్లతో ఈ రెండు కారిడార్ లను ఏర్పాట వుతు న్నాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో విద్యుత్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా చేయడంలో ఈ కారిడార్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లోని బొగ్గును నేరుగా తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు చేరుకుంటుందని అన్నారు. ఈ కారిడార్ ద్వారా మొత్తం5లక్షల 700 కి.మీలు దూరం తగ్గుతుందన్నారు. తెలంగాణలో 19.7 కి.మీలు ఏపీలో 85.5 కి.మీల దూరం ఈ ప్రాజెక్టులో కవర్ అవుతుందన్నారు అశ్వినీ వైష్ణవ్.

గోదావరి నదిపై రైల్వే బ్రిడ్జితోపాటుగా ఈ రైల్వే లైన్ నిర్మాణం జరుగుతుందన్నారు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్. కోస్తా ఏరియాలో తుఫాను ఏర్పడినప్పుడు ఈ కారిడార్ కు సరుకు రవాణాకు కీలకంగా మారుతుందన్నారు. మరోవైపు మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం మీదుగా ఈ లైన్ సాగుతుందన్నారు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్. దీంతో ఆ ప్రాంతం అభివృద్ధికి ఇది కీలకంగా మారనుందన్నారు. ఈ మార్గంలో టన్నెల్స్ నిర్మాణం ఉంటుందన్నారు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.

# తెలంగాణలో 'స్టాన్‌ఫర్డ్' శాటిలైట్ సెంటర్

- మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్‌లో జొయిటిస్ కేపబిలిటీ సెంటర్ విస్తరణ
ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థ జొయిటిస్ హైదరాబాద్‌లో కేపబిలిటీ సెంటర్‌ను విస్తరించి, సెప్టెంబరు నుంచి కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ఈ కంపెనీని సందర్శించగా కంపెనీ ప్రతినిధులు కీత్ సర్‌బాగ్, అనిల్ రాఘవ్‌లు తమ నిర్ణయాన్ని వెల్లడించారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు సైతం చర్చల్లో పాల్గొన్నారు. భారత్‌లో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ తెలిపారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచస్థాయి మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటామని జొయిటిస్ ఇండియా కేపబిలిటీ సెంటర్ ఉపాధ్యక్షుడు అనిల్ రాఘవ్ అన్నారు. తమ కంపెనీ 70 ఏళ్లుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోందని, తమ కేపాబిలిటీ సెంటర్ విస్తరణ ద్వారా వందల మందికి కొత్తగా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. వారి నిర్ణయాన్ని సీఎం స్వాగతించారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, జొయిటిస్ కంపెనీ విస్తరణతో కొత్త ఉద్యోగాలతోపాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.

**గూగుల్ క్యాంపస్‌లో పర్యటన**

కాలిఫోర్నియాలోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బృందం సందర్శించింది. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లను వినియోగించుకోవడం ఎలా..? అనే అంశాలపై గూగుల్
ప్రతినిధులతో సీఎం చర్చించారు. కాలిఫోర్నియాలో సీఎం రేవంత్ అమెరికాలోని ప్రవాస భారతీయ ప్రొఫెసర్, వాణిజ్య సలహాదారు రామ్‌చరణ్‌తోనూ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ని తెలంగాణకు రావాలని సీఎం ఆహ్వానించారు.

## పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- మొదటి పేజీ తరువాయి
గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు చెప్పారు. కానీ, క్షేత్రస్థాయిలో వాటి ప్రతిఫలాలు అందిన దాఖలాలు లేవు' అని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## అనుసంధాన రహదారులకు ప్రణాళిక

- మొదటి పేజీ తరువాయి
సూచించటంతో రహదారులు, భవనాల శాఖ కసరత్తు చేపట్టింది. అవుటర్ రింగు రోడ్డు ఆవల 350 కిలోమీటర్ల మేర రెండు భాగాలుగా ఆర్‌ఆర్‌ఆర్‌ను నిర్మించనున్న విషయం తెలిసిందే. అవుటర్, ఆర్‌ఆర్‌ఆర్ మధ్య సుమారు 70 వేల ఎకరాల వరకు భూమి ఉంటుందని ప్రభుత్వ అంచనా. దీన్ని వివిధ క్లస్టర్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు వీలుగా రహదారులను నిర్మించాల్సి ఉంది. ఆ ప్రాంతంలో రహదారులు, భవనాల శాఖ స్టేట్ రోడ్స్ విభాగానికి రెండు వేల కిలోమీటర్లు, సుమారు నాలుగు వందల కిలోమీటర్ల వరకు జాతీయ రహదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటిని ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై మథనం చేస్తున్నారు.

**12 రేడియల్ రోడ్లు..**

ఆర్‌ఆర్‌ఆర్‌కు అనుసంధానంగా 12 ప్రాంతాల్లో రేడియల్ రోడ్లు అభివృద్ధి చేస్తామని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఎటు నుంచి ఎటు నిర్మించాలి? ఎన్ని అడుగుల వెడల్పు ఉండాలి? ఎంత వ్యయం అవుతుంది? తదితర అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రానున్న రెండు మూడు నెలల్లో ఆ కసరత్తు కొలిక్కి వస్తుందని చెబుతున్నారు. ప్రభుత్వం ఏయే ప్రాంతాల్లో ఏయే క్లస్టర్లను అభివృద్ధి చేస్తుందన్న అంశంపై రహదారులు, భవనాల శాఖకు ఉన్న రెండు వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణంపై స్పష్టత వస్తుందని ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'తో చెప్పారు. ఆయా క్లస్టర్ల విస్తీర్ణం ఆధారంగా రహదారుల వెడల్పును నిర్ణయిస్తారని తెలిపారు.

# మెఘా సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి




సుంకిశాల ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీ (మేఘా కంపెనీ)ని బ్లాక్ లిస్టులో పెట్టాల ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్? డిమాండ్? చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సీఎం చేతగానితనం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిందని వ్యాఖ్యానించారు. హడావుడిగా, ఆగమాగం పనులు చేయించడం వల్లే రిటైనింగ్ వాల్ కూలినట్టు సంబంధిత ఇంజనీర్లు తనతో చెప్పారని ఆయన అన్నారు. త్వరలోనే సుంకిశాలను సందర్శించి, అక్కడేం జరిగిందో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ ప్రమాదంపై సిట్టింగ్ లేదా రిటైర్డ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సుంకిశాల ప్రమాదం ఆగస్టు 2న జరిగిందని, దాదాపు వారం రోజుల పాటు ఆ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం దాచిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం జరిగిందని, కోట్లాది రూపాయల ప్రజల సంపద నీట మునిగిందని అన్నారు.

**మేడిగడ్డ కుంగితే వెంటనే బయటపెట్టినం**

హైదరాబాద్ నగరానికి తాగునీటి కష్టాలు ఉండకూడదని తాము సుంకిశాల ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని కేటీఆర్ అన్నారు. ఎండాకాలంలో నగరంలో నీటి తిప్పలు ఏర్పడడంతో, అప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలంటూ అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం ఒత్తిడి చేసిందని, ఇలా ఆగమాగం పనులు చేయడం వల్లే రిటైనింగ్ వాల్ కూలిందని ఆయన ఆరోపించారు. అధికారులు చెప్పినా వినకుండా గేట్లు అమర్చటం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి కనీసం ఆ ప్రాజెక్టుపై రివ్యూ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. "మంచి జరిగితే మాది. చెడు జరిగితే బీఆర్ఎస్ మీద తప్పుడు ప్రచారం చేసే చిల్లర ప్రయత్నాలు వద్దు. పురపాలక శాఖను పర్యవేక్షించకుండా ఉన్న ముఖ్యమంత్రిదే దీనికి బాధ్యత. మేడిగడ్డ బ్యారేజీ కుంగితే మేము వెంటనే బయటపెట్టినం. ఆ ప్రాజెక్టుపై కాంగ్రెస్ అడ్డగోలు విమర్శలు చేసింది. అవన్నీ అబద్ధాలేనని తేలిపోయింది. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల వరద పోతున్నా బ్యారేజీ చెక్కు చెదరలేదు. కన్నెపల్లి పంప్‌హౌస్? నుంచి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. కేసీఆర్‌కు పేరు వస్తదని ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదు" అని కేటీఆర్? దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ప్రమాదం జరిగితే ఎన్డీఎస్ఏ వచ్చిందని, ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. "సుంకిశాల ప్రమాదంపై బీజేపీ వాళ్లు ఎందుకు మాట్లాడటం లేదు? ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని అనుకోవాలా?" అని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందగౌడ్ ఉన్నారు.

**కనీసం రివ్యూ చేయరా?**

సుంకిశాల ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు లేకుంటే, జరిగిన ప్రమాదాన్ని ఇన్ని రోజులుగా ఎందుకు దాచారని కేటీఆర్? ప్రశ్నించారు. అసెంబ్లీ జరిగేటప్పుడు రాష్ట్రంలో ఏదైనా మంచి జరిగినా, చెడు జరిగినా సభలో ప్రకటించాలన్న సంప్రదాయం ఉందని.. ప్రభుత్వం ఆ పని కూడా చేయలేదని విమర్శించారు. "తప్పు ఒప్పుకోవాల్సి వస్తుందనే ఈ విషయాన్ని ఇన్నాళ్లూ దాచారు. ఇప్పుడేమో బీఆర్ఎస్ మీద నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఈ ప్రమాదం జరిగిన విషయం తెలియదా? తెలిసి పట్టించుకోలేదా? ఒక వేళ సీఎంకు ఈ విషయమే తెలియదంటే మాత్రం ఇది సిగ్గుచేటు. ఆయనకు పాలనపై పట్టు లేనట్టే. కానీ, ఆయనకు తెలుసు అనే నేను అనుకుంటున్నా. ఈ ప్రమాదం గురించి తెలిసి కూడా, కనీసం రివ్యూ చేయకుండా అమెరికా వెళ్లిపోవడమేంది? ఇంతకంటే బాధ్యతా రాహిత్యం మరొకటి ఉండదు" అని ఆయన విమర్శించారు.

## ఈ-పంటలో నమోదైతే ఉచిత పంటల బీమా

- మొదటి పేజీ తరువాయి
సంబంధించి సంస్థలను ఎంపిక చేసింది. అయితే వైకాపా ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకంతో రైతులకు ఒరిగిందేమీ లేదు. పంటలు దెబ్బతిన్నా పరిహారం దక్కలేదు. వ్యవసాయశాఖ సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయాన్ని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో 2019కి ముందున్న పంటల బీమా పథకాన్నే అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ముగిసిందని అధికారులు ఆయనకు వివరించారు. ఖరీఫ్ సాగు మొదలైందని.. మళ్లీ పంటల బీమా అమలుకు టెండర్లు పిలిచి ప్రక్రియ పూర్తి చేసేసరికి జాప్యం జరిగే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం నిర్ణయించారు.

**ఖరీఫ్ వరకు అదే విధానం**

పంటల బీమా అమలుపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, ఆర్థిక, పౌరసరఫరాల శాఖల మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఉపసంఘం గత నెల 23న సచివాలయంలో సమావేశమై బీమా అమలుపై పలు కోణాల్లో చర్చించింది. వేరుశనగ, తదితర పంటలకు ఖరీఫ్‌లో బీమా చేసే గడువు కూడా దగ్గరపడిన నేపథ్యంలో.. కొత్తగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడానికి సరిపడా సమయం లేదు. అన్ని అంశాలూ పరిశీలించిన మీదట ఈ-పంటలో నమోదు చేసుకున్న వారందరికీ ఈ ఖరీఫ్‌లో ఉచిత పంటల బీమా అమలు చేయాలని నిర్ణయించారు. రబీలో మాత్రం ఇది అమల్లో ఉండదు. రైతులు తమ వాటా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# వయనాడ్ ప్రజల కలలన్నీ కల్లలైపోయాయి

ప్రకృతి విపత్తులో వయనాడ్ ప్రజల కలలన్నీ కల్లలైపోయాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వయనాడ్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం కొండచరియలు విరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ తర్వాత బాధితులను కలిసి మాట్లాడారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ... వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి మనమంతా అండగా నిలవాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ విపత్తుతో వందలాది కుటుంబాలు సర్వస్వాన్ని కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిలీఫ్ క్యాంపులో బాధితులను కలిసినట్లు చెప్పారు. అందరం కలిసి పని చేసి బాధితులకు అండగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేయాలని సూచించారు. ఆప్తులను కోల్పోయిన వారికి మనమంతా అండగా నిలబడదామన్నారు. ఈ దుఃఖ సమయంలో అండగా ఉంటానని బాధితులకు చెప్పానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తు నష్టపరిహారంపై అంచనాలు పంపిన వెంటనే సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇది సాధారణ విపత్తు కాదన్నారు.



## ఆగస్టు 13న విజయ దండోర యాత్ర ను విజయవంతం చెయ్యండి,బండారి సురేందర్ మాదిగ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధ్యక్షులు



**సీకే న్యూస్ ఆగస్టు 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోఈనెల 13న ఢిల్లీ కోటపై విజయకేతనం ఎగరవేసిన ఎస్సీ వర్గీకరణ రథసారథి మందకృష్ణ మాదిగకి పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని మాదిగలకు మాదిగ ఉపకులాలకు పిలుపునిచ్చారు.
ఎస్సీ వర్గీకరణ సాధించి రాజ్యాంగఫలాలను మోసుకొస్తు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి హైదరాబాదులో అడిగిడుతున్న మహనీయునికి ఘనంగా మాదిగలు మాదిగ ఉపకులాలు స్వాగతించాలని అన్నారు .
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
మంద రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు , గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ,
కొట్టే శివ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, సోంపల్లి అన్వేష్, కొట్టే అంతోని, సోంపల్లి సాయి కిరణ్, సోంపల్లి రాఘవ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి జన్మదిన వేడుకలు





**సి కె న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం** /పటాన్చెరు నియోజకవర్గ రాష్ట్ర బి.అర్.ఎస్ సీనియర్ యువ నాయకులు జనం మెచ్చిన నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు బొంబాయ్ కాలనీలో గల బస్తీ దవాఖానా ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు.కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ,సర్కిల్ మరియు డివిజన్ బి.అర్.ఎస్ నాయకులు,మహిళ సంఘాల నాయకురాలు, కాలనీ సొసైటీ సభ్యులు,బి.అర్.ఎస్ యువ నాయకులు, కార్యకర్తల తో కేక్ కట్ చేసి పుట్టిన రాజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతి నగర్ డివిజన్ ను ఆదర్శ రెడ్డి దంపతులు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని, మరెన్నో జన్మదిన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం బస్తీ దవాఖానా లో ఫైలేరియా నివారణ కార్యక్రమం లో భాగంగా ఈరోజు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి బూత్ లెవెల్ ఆరోగ్య కేంద్రం ప్రారంభించి మాత్రలు వేయించడం జరిగింది.ఆరోగ్య కేంద్రం లో ఈరోజు 10వ తేది మరియు 11వ తేది నాడు మాత్రలు వేయించడం జరుగుతుంది.అలాగే ఈ నెల ఆగస్టు 12 నుండి 25 వరకు ఫైలేరియా నివారణ కొరకు ఇంటి ఇంటి కార్యక్రమం జరుగుతుంది అని పి.ఎచ్.సి డాక్టర్ కల్పన ,నేత్రవతి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు,బి.అర్.ఎస్ అనుబంధ అధ్యక్షులు,మహిళ సంఘాల నాయకులు,కాలనీ అధ్యక్షులు డైరెక్టర్లు,తెరాస కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిచే ఎంపీకి వినతి పత్రం

- తెలుగు సాహిత్య సంస్కృతి సమితి అధ్యక్షుడు
- పి.తులసీనాధం నాయుడు



**పలమనేరు,ఆగస్టు10, సి కె న్యూస్.** తెలుగు భాషా పరి పరిరక్షణకు కృషి చేయాలని, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిఅధ్యక్షులు పి. తులసినాధం నాయుడు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుకు, గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో, శనివారం వినతి పత్రం అందించారు.
ఈ సందర్భంగా, ఎం. పి మాట్లాడుతూ.... తెలుగుభాషకు పూర్వ వైభవం వస్తుందని, అందుకు తగిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి, తులసీనాదం నాయుడు, కార్యదర్శి పుష్ప,మురళి,సురేష్, వినోద్ పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కరించే వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా 20 సంవత్సరాలు పైగా స్కూల్స్ లో పనిచేస్తున్న సుమారు 60 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు వేతనాలు అందక గత ఎనిమిది తొమ్మిది నెలల ఇబ్బంది పడుతున్నారని గత 11 నెలలుగా కోడిగుడ్ల బిల్లు ఇవ్వడం లేదని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్కు అక్షయపాత్ర ఫౌండేషన్ కు మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించి దాన్ని ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విధంగా 10,000 వేత్తనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఉచితంగా ఒక్కొక్కరికి పది లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని కోడిగుడ్లు గ్యాస్ సరుకులు ప్రభుత్వ సరిపడా చేయాలని కనీస వేతనం చట్టం అమలు చేయాలని పిఎఫ్ ఏఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్స్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని వైరా మండలం స్నానాల లక్ష్మం పురం గ్రామంలో కలిసి వినతి పత్రం పత్రం ఇచ్చినట్లు దండు ఆదినారాయణ తెలిపారు స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే ఖమ్మం డిఇఓ తో మాట్లాడే సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వటమే కాకుండా పది రోజుల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని దండు తెలిపారు వెంటనే స్పందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు .
ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు ఎస్.కె రంజాన్ సిలక శివ సిపిఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ కల్లూరు మండల కార్యదర్శి దామాల్ దయాకర్ రావు ఎమ్ రాంబాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ రివర్సైడ్భద్రాచలం సేవలు అభినందనీయం.

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,**రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్సైడ్ సేవలు అభినందనీయమని తాజా మాజీ అధ్యక్షుడు రోటేరియన్ బూసి రెడ్డి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు జరిగాయని భద్రాచలం శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు అభినందించారు.
శనివారం భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్లో గల అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ నందు 'రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం' 4వ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోటరీ క్లబ్బులు చేస్తున్న ప్రస్తుత సేవలతో పాటుగా ఈ గిరిజన ప్రాంతంలో చిన్నచిన్న చెక్ డామ్స్, చెరువుల మరమ్మత్తులు, విద్యా వైద్యం పై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించాలని, ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో తమ వంతు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని, కంపెనీల తో మాట్లాడి వారి సిఎస్ఆర్ నిధుల ద్వారా కూడా ఆర్థిక సహాయ వెసులుబాటును అందించేందుకు ప్రయత్నిస్తామని, గతంలో చేసిన కార్యక్రమాల కంటే డా.రమేష్ బాబు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరుగాలని ఎం యల్ ఏ డా.తెల్లం వేంకటరావు పేర్కొన్నారు.
అనంతరం రోటరీక్లబ్ 3150 రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీక్లబ్ లు నిరుపేద ప్రజలకు సేవలందించాలని, విద్యార్థుల చదువుకు సహాయ సహకారాలందించాలని, హెల్త్ క్యాంపుల ద్వారా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈనెల 31న మరియూ సెప్టెంబర్ ఒకటో తేదీన, రెండు రోజులూ రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్సైడ్ మరియూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ వారి ఉన్నత శ్రేణి కార్పొరేట్ హాస్పిటల్ వారి సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించ దలిచామనీ, ఆ తరువాత ఏజెన్సీ ప్రాంతం మొత్తం విస్తరిస్తామనీ, ఇంట్లోని ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారనీ, ప్రతినెలా నిర్వహించే ఈ ఉచిత వైద్య పరీక్షలను ప్రతినెల ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి సూచించారు.
ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్భద్రాచలం అధ్యక్షులుగా ఎన్నికైన రోటేరియన్ డా.మడిపెద్ది రమేష్ బాబు, కార్యదర్శిగా రోటేరియన్ గంజి సంపత్, ట్రెజరర్గా రోటేరియన్ ధనకొండ రాఘవయ్యల చేత తాజా మాజీ గవర్నరు డా.బురీసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ డి. సాంబశివ రావు, అసిస్టెంట్ గవర్నర్ పి.భూషణ్ రావు, వైద్యులు డా.దేవరాజ్, డా.విజయరావు, డా. రామకృష్ణ, డా.రమేష్, పుర ప్రముఖులు నూతన కార్యవర్గ సభ్యుల కుటుంబ సభ్యులు, మిత్రులు శ్రేయోభిలాషులు, రివర్ సైడ్ క్లబ్ సభ్యులు మంగళగిరి హనుమంతరావు, ఐతం రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జె వి రమణ, ఏరియా సేఫ్టీ అధికారికి వీడ్కోలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,**కె టి కె 1 మరియు 5 కు ఏజెంట్ గా బదిలీ పై వెళుతున్న జే వేంకట రమణ, ఏ ఎస్ ఓ కి జి ఎం కార్యాలయము నందు జిఎం కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జె వెంకట రమణకి ఇంచార్జీ జనరల్ మేనేజర్ వీరభద్ర రావు ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ అధికారులచే ఘన సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి. శ్యామ్ సుందర్ , ప్రాజెక్టు అధికారి మణుగూరు ఓసి శ్రీనివాస చారి , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , డిజీయం (ఐ ఈ డి) కె వెంకట్ రావు , డిజిఎం (ఎఫ్,ఏ) అనురాధా , సీనియర్ సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్ , పర్యావరణ అధికారి జే శ్రీనివాస రావు ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, పిఏ టు జిఎం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు....

## నేడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

- **ములకలపల్లిలో సీతారామ ప్రాజెక్టు 2వ,3వ పంపు హౌజ్ ట్రయిల్ రన్**
- **వైరాలో సీఎం సభాస్థలి పరిశీలన**
- **హాజరుకానున్న మంత్రులు ఉత్తమ్, తుమ్మల**



**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10.30గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం పూసుగూడెంలో, కమలాపురంలో సీతారామ ప్రాజెక్టు 2వ, 3వ పంపు హౌజ్ ట్రయల్ రన్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి వైరా పర్యటన సందర్భంగా సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్ల వివరాలను ప్రెస్ మీట్ ద్వారా మీడియాకు వెల్లడిస్తారని తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి సాయంత్రం నాలుగు గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు హెడ్ మాస్టర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు. అనంతరం కూసుమంచి, ఖమ్మంలో పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని దయాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గురు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపల్ కార్మికురాలు ఓదెమ్మ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం.

- తక్షణ పరిహారంతోపాటు కుటుంబలో ఒకరికి ఉద్యోగం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- మహిళా కార్మికురాలు బత్తుల ఓదెమ్మ మృతిపట్ల సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,**కొత్తగూడెం : అవగాహన లోపంతో దోమల మందుతాగి మృత్యువాతపడిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు బత్తుల ఓదెమ్మ (50) కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని, ఇలాంటి సంఘటనలు జరగకుండా మున్సిపల్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసికోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. హైద్రాబాద్లో ఉన్న కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఓదెమ్మ మృతివార్త తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు, ఓదెమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మహిళా కార్మికురాలు మృతి చెందడం బాధాకరమని, ఆమే కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణ సహాయంగా మున్సిపల్ నిధుల నుంచి రూ.3 లక్షల పరిహారంతో పాటు, కర్మకాండలు రూ.10వేలు వెంటనే అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు ఇప్పటికే సంబందిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఓదెమ్మ కుటుంబానికి అదనపు ఆర్థిక సహాయంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి మంజూరు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేలా ఒప్పిస్తానన్ని తెలిపారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపించి భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలసిన భాద్యత మున్సిపల్ అధికారులపై ఉందని, కార్మికులకు విధి నిర్వహణలో కావాల్సిన త్రాగునీరు, రక్షణ పరికరాలు సమకూర్చాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సిపిఐ మున్సిపల్ పక్ష కౌన్సిలర్లు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు మృతదేహాన్ని ఓదెమ్మ స్వగృహం 3 ఇంక్లైన్ ఏరియాకు తరలించారు. కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మారావు, యూసఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్ షమీమ్ తదితరులు ఓదెమ్మ మృతదేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించారు.

## పుష్ప సినిమాను తలపించే విధంగా గంజాయి పట్టివేత.

**భద్రాచలం బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ ట్రక్కు కింద భాగంలో భారీగా గంజాయి పట్టివేత.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 10,**
శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బ్రిడ్జి వద్ద భారీగా గంజాయి పట్టుకున్న భద్రాచలం ఎక్సైజ్ అధికారులు ట్రాక్టర్ క్రింద భాగంలో అర ఏర్పాటు చేసి తరలిస్తూ పట్టుబడ్డ ట్రాక్టర్.తదుపరి వివరాలు తెలియాల్సి వుంది......

# ఎస్పీ రోహిత్ రాజ్ కు ఆదివాసీసేన జిల్లా కమిటీ అభినందనలు.

- చర్ల మండల కేంద్రం లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 02 కోట్ల రూపాయలు తో అంబులెన్స్ తో కూడిన పక్క ప్రభుత్వ ఆసుపత్రి.
- గిరిజన క్రీడాకారులు కోసం దుమ్ముగూడెం లో 2 కోట్ల రూపాయలు తో ఇండోర్ స్టేడియం, త్వరలో ఆదివాసీ సంఘాలతో... ప్రజా ప్రతినిధులతో... పౌర సన్మానం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10:
జిల్లా శాంతిభద్రతలు చూసే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో గిరిజనుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, అలాగే దుమ్ముగూడెం మండల కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మించడం పట్ల జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కు గిరిజనుల పక్షాన, ఆదివాసి సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లాకో -కన్వీనర్ వజ్జా సురేష్, జిల్లా నాయకులు శెట్టిపల్లి శ్రీను, చింత అరుణ, కోర్స నరేష్, రాజేశ్వరి, నాగరాజు తెలిపారు..

శనివారం భద్రాచలం లో జరిగిన ఆదివాసీ సంఘాలు మరియు ఆదివాసీసేన జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో వజ్జా సురేష్, శెట్టిపల్లి శ్రీను మాట్లాడుతూ ఆదివాసీ తెగల అంతర్జాతీయ దినోత్సవం ను పురస్కరించుకొని బాల్య వివాహాల ద్వారా ఎదుగుదల పైన చూపే ప్రభావం తో పాటు, ఆదివాసీ లలో స్వతహాగా వచ్చే క్రీడా నైపుణ్యాల పట్ల, ఆదివాసీలకు - ప్రస్తుత సమాజం మధ్య వున్న అంతరాల తో పాటు, ఉన్నత చదువుల ద్వారా , ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి గర్వకారణంగా ఆదివాసీ సమాజం, యువత ముందుకు వెళ్ళడానికి దిశా నిర్దేశం తో చేయడం తో పాటు, అండగా నిలుస్తునందున వారికి మరోమారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.



## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భక్తులకు అన్నదానం చేసిన శ్రీ లక్ష్మీ గణేష్ బోర్ వెల్స్ శ్రీశైలం గౌడ్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నారం గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీ గణేష్ బోర్వెల్స్ యజమాని శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన శ్రీశైలం గౌడ్ దంపతులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, మంచిరేవుల అశోక్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్ నాయక్, రాఘవేందర్, సుప్ప నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా ఆర్టీసీ బస్ 10% డిస్కౌంట్.



సీకే న్యూస్, గంజి వాసుదేవ్ , సికింద్రాబాద్ : శ్రావణమాసం సందర్భంగా ఆర్టీసీ డిస్కౌంట్ ప్రవేశపెట్టినట్లు రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండ్లిలకు ఇతర కార్యక్రమాలకు రాజధాని మెట్రో ఎక్స్ప్రెస్ అండ్ సిటీ ఆర్డినరీ ఆర్టీసీ బస్సులో ప్రయాణించేందుకు బస్సు బుక్ చేసుకునే వారికి శ్రావణమాసంలో మాత్రమే 10% డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి డిపాజిట్ లేకుండా బస్సులను బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్ బుక్ చేసుకోదలచిన వారు పూర్తి వివరాలకు 9959226147, 9966961800 నెంబర్లను సంప్రదించగలరు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో

- జన చైతన్య యాత్ర పోస్టర్. ఆవిష్కరణ .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 10.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమకారులఫోరం సభ్యులు.
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్.చీమ శ్రీనివాస్. ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27న సికింద్రాబాద్లోని హరి హర కళాభవన్ లో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం. 6.వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మేడ్చల్ జిల్లా. అల్వాల్ లో.చైతన్య యాత్ర ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సురేందర్ రెడ్డి. రాష్ట్ర ప్రధాన పటోళ్ల సురేంద్రరెడ్డి. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు. పోతు జ్యోతి రెడ్డి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. కొంతం యాదిరెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాల శ్యామల. నరేందర్. జానకి. సుదర్శన్ రాంబాబు..ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు.సంగిశెట్టి క్రిస్టఫర్ .ఆధ్వర్యంలో. భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య జిల్లా కార్యదర్శి మల్లం వెంకటేశం ఉపాధ్యక్షులు మంటి రమేష్ మంటి లింగయ్య కదిరేణి స్వామి మట్టి శంకర్ గంధ మల్ల బాలయ్య గంధ మల్ల గోపాల్ స్వామి గంధ మల్ల. మల్లమ్మ.గంగ దారి సత్తయ్య ఏ స్వామి. సురుపంగ.గణేష్ తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 10.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి. పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్ జిల్లా నాయకులు పడమటి మమతా నరేందర్ రెడ్డి ముద్దసాని కిరణ్ రెడ్డి సురకంటి వెంకటరెడ్డి దాసిరెడ్డిగూడెం మాజీ సర్పంచి సంజీవరెడ్డి కొండూరు వెంకన్న కీసరి రాంరెడ్డి మండల నాయకులు బొడిగె లింగస్వామి ఐటి పాముల ప్రభాకర్ రామచంద్రు ఉండాడి వెంకటేశం ఈ కార్యక్రమంలో పాల్గొని.
కేక్ కట్ చేసి బర్త్డే సంబరాలు నిర్వహించినారు. తదనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి అక్కడ పేషెంట్లకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు. నాయకులు మాట్లాడుతూ పైల్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోనగిరి నియోజకవర్గ%శీ% అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని. ప్రభుత్వ నిధులే కాకుండా ఆయన సొంత నిధులు కూడా కేటాయించి నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినారని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్వయం శక్తితో యువత ఎదగాలి

- శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- నర్సింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డబ్ల్యూఐ డబ్ల్యూఏ దీప్తి



సీకే న్యూస్ : ఆగస్టు 10:షాద్ నగర్ :నర్సు ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని యువత స్వయం శక్తితో ఎదగాలని డబ్ల్యూఐ డబ్ల్యూఏ దీప్తి అన్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రతం ఎడ్యుకేషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ .... నర్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత ఆయా రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. నర్సింగ్ శిక్షణ కేంద్రాలకు అనుభవజ్ఞులు ఉపాధ్యాయుల చేత శిక్షణ అందిస్తున్నారని అలాంటి సేవలను ప్రతి ఒక్క విద్యార్థి సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. నర్సింగ్ శిక్షణ పూర్తి చేయడం ద్వారా, మీకు ఎక్కువ ఉపాధి అవకాశాలు, మరియు మంచి వేతనం పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత, మీరు సమాజంలో ఆరోగ్య సంరక్షణలో సేవలందించడానికి ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉంటారని పలు సూచనలు చేశారు. శిక్షణ ద్వారా మీ వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో గొప్ప అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా పొందే శిక్షణతో మీరు నర్సింగ్ రంగంలో విజయవంతంగా ముందుకు సాగవచ్చని ఈ సందర్భంగా సంబోధించారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ హెడ్ సృజన, రేజినల్ కోఆర్డినేటర్ ఎడ్యుకేషనల్ కుర్బానీ, సౌజన్య , మాధవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాలమ్మ ,ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టాపనద మహెూత్సవానికి ఎమ్మెల్యే ను ఆహ్వానించిన దేవాలయ కమిటీ బృందం



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఆగస్టు 10:చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో తేదీ 11-8-2024 ఆదివారం నుండి 14-08-2024 బుధవారం వరకు జరుగు శ్రీ మహంకాళమ్మ, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని శనివారం దేవాలయ కమిటీ బృందం కలిసి ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కచ్చితంగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ పాశం సంజయ్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లందగిరి భీమయ్య, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు లందగిరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కుడుముల బసవ రెడ్డి, ఉపాధ్యక్షులు కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ వేదికలపై కూచిపూడి నృత్యానికి ప్రాచుర్యం.

- కూచిపూడి నృత్య విజేతలను అభినందించిన ఏ సి పి, సీఐ.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. మన తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు చెందిన కూచిపూడి నృత్యం భారత దేశవ్యాప్తంగా ప్రాచర్యం పొందడం అభినందనీయమని సత్తుపల్లి ఏసిపి రఘు అన్నారు.
కూచపూడి డాన్స్ మాస్టర్ అనూష స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కొంతకాలంగా కూచిపూడి నృత్య శిక్షణ ఇస్తున్నారు.
ఇక్కడ శిక్షణ పొందుతున్న పదిమంది
బాలికలు ఇటీవల కాకినాడ , ఏలూరులో జరిగిన జాతీయస్థాయి కూచిపూడి నృత్య పోటీలలో అవార్డులు సాధించారు .
ఈ సందర్భంగా సత్తుపల్లి ఏసీపీ రఘు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ తో కలిసి శనివారం విజేతలను అభినందించారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏసిపి, సీఐ మాట్లాడుతూ ప్రపంచ రికార్డు సాధించిన ఈ శాస్త్రీయ నృత్యం అనేక విశ్వ వేదికల పైన ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలను నమోదు చేసుకోవడం అభినందనీయమన్నారు.
కూచిపూడి నాట్యాచారిని అనూషను, విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.
విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న మన కళలను , సంస్కృతులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం కన్నుల పండుగగా జరిగింది.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మరియు మండల గ్రామీణ ప్రాంతాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం పండుగ వాతావరణం ల జరుపుకొని ఆదివాసుల ఐక్యతకు నాందిపలికేలా కార్యక్రమం నిర్వహించు కోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ అధికారు లకు, సిబ్బందికి, ఆదివాసి పెద్దలకు ,వివిధ గిరిజన సంఘాల నాయకులకు, యువతకు, మహిళా ఉద్యోగస్తులకు ప్రత్యేక శుభాభినందనలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి నియమించ బడ్డ ఐటీడీఏ అధికారులు, ఆదివాసి గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, తక్కువ సమయంలోనైనా వారికి అప్పగించిన పనిని చాలా బాధ్యతగా నిర్వహించారని, వేడుక నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారని అన్నారు. శుక్రవారం మహనీయుల విగ్రహాల కు శ్రద్ధాంజలి ఘటించిన దగ్గర నుండి ఆదివాసి భవనంలో నిర్వహించే కార్యక్రమానికి వివిధ సంస్కృతిక బృందాలతో కన్నుల పండుగల నృత్యాల తో ఐకమత్యంగా కలిసి వచ్చి అతిథుల ప్రసంగాన్ని బాధ్యతగా వీక్షించి, వారిలోని ఉత్సాహాన్ని తెలపడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, అనధికారుల కు గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో ఆదివాసుల ఐక్యతను చాటుకుంటూ ముందుకు సాగాలని, మహనీయుల
ఆశయాలను పోరాటాల స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి.

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,
కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం సాధన గ్రౌండ్లో క్రీడా పోటీలను నిర్వహించారు ఈ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పాల్గొని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోజువారి వృత్తిలో భాగంగా మానసికంగా వృత్తి పడంగా ఒత్తిడికి గురవుతారు అలాంటి సమయంలో ఈ క్రీడలు పోటీలు మానసిక ఉల్లాసముతో పాటు మానసికంగా దృఢత్వాన్ని ఇస్తాయని అన్నారు. అనంతరం న్యాయమూర్తులు న్యాయవాదులు మూడు జట్లుగా విభజించి పోటీలను నిర్వహించగా ఆ పోటీలను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ తిలకించారు ఉదయం నుంచి సాయంకాలం వరకు క్రికెట్ పోటీలు కొనసాగగా న్యాయ మూర్తులు న్యాయవాదులు ఉల్లాసంగా క్రీడా స్ఫూర్తితో క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ, మూడవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్, కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు, ఎమ్మెస్సార్ రవిచంద్ర , సాదిక్ పాషా,దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రతిభ సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో సీఎం రేవంత్ సోదరుడు



యాదాద్రి యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 10 : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపి. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు. అధికారులు పాల్గొన్నారు

# టిప్పర్ లారీ గుద్ది ఇద్దరు మృతి



సీకే న్యూస్ ఆగస్టు 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ మల్లీకుదుర్ల గ్రామానికి చెందిన గురజాల మల్లారెడ్డి తండ్రి నరసింహారెడ్డి వయస్సు 60 సంవత్సరములు మరియు అతని బావమరిది అదే గ్రామానికి చెందిన సారం పెళ్లి అమరేందర్ రెడ్డి తండ్రి షణ్ముఖ రెడ్డి వయస్సు 40 సంవత్సరములు గార్లు ఇరువురు కలిసి సారంపల్లి అమరేందర్ రెడ్డి ద్విచక్ర వాహనంపై ధర్మసాగర్ వైపు వెళ్తుండగా జానకపురం గ్రామ వద్దగల ఎస్సీ కాలనీ వద్దకి సమయం మధ్యాహ్నం 3 గంటల వరకు వచ్చేసరికి ఎదురుగా టీఎస్ 15 యూసి 9459 నెంబర్ గల టిప్పర్ డ్రైవర్ అట్టి వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అమరేందర్ రెడ్డి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టగా అమరేందర్ రెడ్డి, మల్లారెడ్డి అక్కడికక్కడే మరణించినారు. ఇట్టి విషయంపై మల్లారెడ్డి , కుమారుడు గురజాల రామారెడ్డి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం అయినది.


# తేజ న్యూస్ జర్నలిస్ట్ పుట్టినరోజు వేడుక ఘనంగా.నిర్వహించిన. కాంగ్రెస్ పార్టీ నాయకులు. సాబెర్.భాయ్



సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 11 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ ) మెదక్ జిల్లా చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు. స్టాలిన్ నర్సింలు పుట్టినరోజు వెడుకలు ఘనంగా నిర్వహించిన చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యువ నాయకుడు సాబేర్ భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల. నవీన్ .ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాస్. మండల్ జనరల్ సెక్రెటరీ .కొండి. శ్రీనివాస్.కిసాన్ సెల్ అధ్యక్షుడు. సిహెచ్ శ్రీనివాస్. మండల్ సోషల్ మీడియా. మోహన్ నాయక్ నవీన్ నాయక్. సినియర్ నాయకులు కాషాబోయిన శ్రీనివాస్ సాబేర్ బాయ్. ఒసం నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తలసేమియ పిల్లల కోసం ఆత్మకూరు (ఎం) పోలీస్ స్టేషన్ దగ్గర మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది తేది.15.08.2024 రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది కావున స్వచ్ఛంద రక్తదాతలు వచ్చి రక్తదానం చేయవలసిందిగా మనవి




# జాతీయ ఫైలేరియా నూలు పురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్ .



సి.కే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం /సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని జాతీయ ఆరోగ్య సంస్థ మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఫైలేరియా మరియు నూలి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పటాన్చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం నందు పలువురికి ఫైలేరియా మాత్రలు వేయడం జరిగింది. కార్యక్రమానికి అతిథిగా హాజరై ఆశా వర్కర్ల అంకిత భావంతో పనిచేస్తున్నారని అభినందిస్తూ, ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసరాలలో నీటి తడిని ఉంచకుండా దోమల నిర్మూలనకు తగిన ప్రాధాన్యం అందించాలని రోగాల బారిన పడకుండా తమకు తాము స్వీయ నియంత్రణ పాటించాలని పృధ్వీరాజ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో హుస్సేన్ , ఆశా వర్కర్లు, %వీణ=% ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, సభ్యులు ప్రణీత్ చారి, ఇజ్రాయిల్, వినయ్ గౌడ్, ప్రణయ్, ఖాజా, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరిద్దాం..

- రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదు.కార్మికుల ప్రాణాల కన్నా ఉత్పత్తి ప్రధానం కాదు.
- సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ పిలుపు.
- సింగరేణి చరిత్రలో తొలిసారిగా అన్ని గనుల సేఫ్టీ, మైన్స్ కమిటీ ప్రతినిధుల తో సుదీర్ఘ సమీక్ష.
- 11 ఏరియాల నుంచి హాజరైన 1500 మంది ఉద్యోగులు.
- రక్షణ పై ప్రతి ఏరియా నుంచి సూచనలు చేసిన కార్మికులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10,బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు విలువైనవని, రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదని, రక్షణ పై ఉన్న నియమ నిబంధనలను పాటిస్తూ అందరూ కలిసి సురక్షిత సింగరేణి ని ఆవిష్కరించే లక్ష్యంతో పనిచేస్తూ ఉత్పత్తిని సాధించాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కార్మికులకు పిలుపునిచ్చారు.

సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఆయన 11 ఏరియా లోని మొత్తం 40 గనులు, విభాగాలకు చెందిన రక్షణ కమిటీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, మైన్స్ కమిటీ సభ్యులు, ఇతర రక్షణ సూపర్వైజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎప్పుడూ గనుల్లో మేనేజర్ల సమక్షంలోనే జరిగే ఈ సమావేశాన్ని సంస్థ సీఎండీ స్వయంగా నిర్వహించి నేరుగా సలహాలు సూచనలు స్వీకరించడం ఇదే తొలిసారి కావడంతో కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అన్ని రంగాలలో అత్యుత్తమ కంపెనీగా నిలిచినప్పటికీ ప్రమాదాల నివారణలు మాత్రం కొంత వెనకబడటం విచారకరమని, దీనికి కారణం ఎక్కువగా మానవ తప్పిదాలే అని సీఎండీ పేర్కొన్నారు. ప్రతి పనికి కొన్ని ఎస్ ఓ పి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) నిర్దేశించబడ్డాయని, వీటిని సరిగా పట్టించుకోక పోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ వీటిని పాటించాలన్నారు. కార్మికుల రక్షణకు ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా సౌకర్యాలు సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులను నియమిస్తున్నామని, రామగుండం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దుతున్నామని హామీ ఇచ్చారు.

సూపర్వైజర్ల, ఇతర ఉద్యోగుల కొరతను తీర్చేందుకు 1800 పోస్టులకు ఇప్పటికే నియామకల ప్రక్రియ చేపట్టామని, వచ్చే రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. తద్వారా గనుల్లో సూపర్వైజర్ల కొరత ఉండబోదని స్పష్టం చేశారు. కార్మిక కాలనీలను గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. చాలామంది ఉన్నత చదువులు చదివిన యువకులు ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్నారని, అలాంటిది సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించిన వాళ్లంతా అంకితభావం, సంస్థ పట్ల కృతజ్ఞతతో పనిచేయాలన్నారు. గనిలో జరిగే ప్రమాదాల కన్నా రోడ్డు ప్రమాదాల్లో యువ కార్మికులు మృతి చెందని పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రక్షణ పై అవగాహన కు ఎంవీటీసీల లో ప్రత్యేక శిక్షణలు ఇప్పించనున్నట్లు, అలాగే ఎంవీటీసీలను ఆధునికీకరించనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న రక్షణ, మైన్స్ కమిటీ సభ్యులు అనేక విలువైన సూచనలు చేశారు. వారసత్వ ఉద్యోగాల కారణంగా ఉన్నత చదువులు చదివిన యువకులు సింగరేణిలో చేరారని, వీరికి గనిలో పని చేయడంలో మరింత ప్రత్యేక శిక్షణ అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. సీనియర్ కార్మికులు రిటైర్ అవ్వటం వల్ల కొంత అనుభవ రాహిత్యం ఏర్పడుతుందన్నారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు అందించాలని, గనుల్లో మరింత అధునాత ఆటోమేషన్ జరపాలని సూచించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రతి ఏరియా నుంచి మాట్లాడిన కార్మికులు సీఎండీ తో నేరుగా మాట్లాడే అవకాశం లభించడంతో భావోద్వేగాలకు గురయ్యారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), డి సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), జి వెంకటేశ్వర్ రెడ్డి( పి అండ్ పి) మాట్లాడారు. సమావేశానికి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం. సుభానీ స్వాగతం పలికారు. జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, అన్ని ఏరియాల నుంచి జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# తేజ న్యూస్ జర్నలిస్ట్ పుట్టినరోజు వేడుకలు. నిర్వహించిన. కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు



సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 11 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )మెదక్ జిల్లా చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు. స్టాలిన్ నర్సింలు పుట్టినరోజు వెడుకలు ఘనంగా నిర్వహించిన చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల. నవీన్ .ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాస్. మండల్ జనరల్ సెక్రెటరీ .కొండి. శ్రీనివాస్.కిసాన్ సెల్ అధ్యక్షుడు. సిహెచ్ శ్రీనివాస్. మండల్ సోషల్ మీడియా. మోహన్ నాయక్ నవీన్ నాయక్. సినియర్ నాయకులు కాషాబోయిన శ్రీనివాస్ సాబేర్ బాయ్. ఒసం నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,.


# వాటర్ ప్లాంట్ పునర్నిర్మాణ ప్రదాత సంజీవ రెడ్డి గారికి కృతజ్ఞతలు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు ఎం: ఇందిరానగర్ కాలనీ (అంగడి) వాటర్ ప్లాంట్ మెమ్రీన్ పరికరం (%వీవఎతీవవఅ%) పాడైపోవడం వలన కొద్ది రోజులుగా నీటి సరఫరా బంద్ కావడంతో సమస్యను స్పెషల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లగా వారు నిధులు లేవు అని తెలపడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (జిల్లా కాంగ్రెస్ నాయకులు) యెల్లంల సంజీవ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి 50,000 రు.ల విలువైన మెమ్రీన్ (%వీవఎతీవవఅ%) పరికరం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారికి ఆత్మకూర్ పట్టణ ప్రజల తరుపున ముఖ్యంగా ఇందిరానగర్ ప్రజల తరుపున వారికి ప్రత్యేక కృత్షతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, %చీూఖ×% జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,వేముల నరసింగరావు ,నాగం మల్లారెడ్డి,వేముల నరసింహ,వాటర్ మెన్ నోముల క్రిష్ణమూర్తి, విద్యాసాగర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రశాంతంగా మొదటి రోజు పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు

### కొల్లాపూర్ పీయు పీజీ సెంటర్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్



సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ లో శుక్రవారం ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్, కామర్స్, ఎమ్మెస్ డబ్ల్యూ మరియు ఎంబీఏ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని కళాశాల, ప్రిన్సిపల్ మరియు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ డాక్టర్ మార్క్ పోలోనియస్ తెలిపారు అనంతరం వారు పరీక్ష హాల్స్ ను పర్యవేక్షించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని వారు తెలిపారు

### దర్వేష్ ఖాద్రి దర్గాను దర్శించుకున్న "జటప్రోలు" గ్రామ మాజీ సర్పంచ్ "ఎస్కే ఖాజ"

జటప్రోలు గ్రామ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ



సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:పెంట్లవెల్లి మండల కేంద్రం లోని జటప్రోలు గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న సయ్యద్ దర్వేష్ అలీ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాల సందర్భంగా శనివారం గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ వారి కుటుంబ సభ్యులతో కలసి ఉర్సు ఉత్సవాలలో పాల్గొని దర్గా ను దర్శించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాలను గత మూడువందల సంవత్సరాలకు పైగా ఈ ఉత్సవాలు నేటి వరకు ఇలాగే కొనసాగుతున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా నిర్మిస్తున్న జనరల్ మేనేజర్ కార్యాలయం.

- పనులను పర్యవేక్షించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 10, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు నూతనంగా త్రీ ఇంక్లైన్, రెస్క్యూ స్టేషన్ వద్ద నిర్మిస్తున్నటు వంటి జనరల్ మేనేజర్ కార్యాలయం, ఏరియా వర్క్ షాప్ లలో జరుగుచున్న సివిల్ పనులను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారుల కు తగు సూచనలు సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్.ఓ.టు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, అధికారులు టి. శ్రీకాంత్, అనిల్, శంకర్, ఎం. మురళి, కే శేషశ్రీ, వి.శ్రీనివాసరావు, సివిల్ సూపర్వైజర్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యవారిపేట లో ప్రతీ ఇంట్లో దోమల మందు పిచికారీ



సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :మలేరియా నియంత్రణే ధ్యేయంగా నిర్వహిస్తున్న దోమల మందు పిచికారీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేరూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రాహిల్ తెలిపారు. రాహిల్ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ ధారావత్ శ్రీను మండలంలోని అయ్యవారిపేట లో చేపట్టిన మొదటి విడత దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. స్ప్రే చేస్తున్న తీరును పరిశీలించి,ఇళ్లలో ఉన్న ఎన్ని గదులకు పిచికారీ చేస్తున్నదీ గమనించారు. దోమల మందు ఏసిఎం5శాతం రసాయనం వినియోగించే మోతాదు, స్ప్రే చేసిన ఇళ్ల వివరాలపై ఆరా తీశారు. గ్రామంలో జ్వరాలపై ఆరా తీసి, జ్వర లక్షణాలతో ఉన్న వ్యక్తికి అక్కడికక్కడే నిర్ధారణ పరీక్ష చేయించి మాత్రలు అందజేశారు. స్ప్రేయింగ్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలేరియా, డెంగీ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడొచ్చని అన్నారు. ఈ వర్షాకాలం వెళ్లేంతవరకు కాచి వడగట్టిన వాటర్ ను తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ధారావత్ శ్రీను ఏఎన్ఎం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెళుతుంటారుగా.. ఇది తెలియకపోతే ఎలా..? ఇప్పుడైనా తెలుసుకోండి మరి..




తిరుమలలో ప్రతి సంవత్సరం వైశాఖాన ఆగమోక్తంగా సుమారు 450 రకాల సేవలు, ఉత్సవాలు, పూలు జరుగుతుంటాయి. ఆ ఉత్సవాలప్పుడు యాత్రికుల వల్ల గానీ, ఆలయ సిబ్బంది వల్ల గానీ తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. ఆ పొరపాట్లను క్షమించి, దోషాలను నివారించమని స్వామివారిని కోరుతూ.. చేసేదే పవిత్రోత్సవం. ఆగమశాస్త్రం ప్రకారం మూడు రోజులు ఈ ఉత్సవాలు జరుగుతాయి.

పవిత్రం. ఉత్సవం అనే రెండు పదాల కలయిక చల్ల పవిత్రోత్సవం ఏర్పడింది. పవిత్రోత్సవం నుంచి రక్షిస్తుందని 'జయఖ్య సంహిత' వివరిస్తుంది. ఈ ఉత్సవం చీకటి లేదా ప్రకాశవంతమైన పక్షం 12వ రోజున జరగాలని గరుడ పురాణం చెబుతోంది. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారి ఉత్సవమూర్తులకు కావలసిన పవిత్రాలు చేయడానికి శ్రేష్ఠమైన జాతి పత్తి మొక్కలను పెంచుతారు. అత్యంత పవిత్రమైన దైవమొక్కగా భావించే తులసి పెంచే పెరట్లోనే ఈ మొక్కలను పెంచుతారు.

**ఆరు శతాబ్దాలకు పూర్వం:**

తిరుమల ఆలయంలో 1463 నాటి నుంచి పవిత్రోత్సవాలు చేస్తున్నారు. ఆలయంలోని మొదటి ప్రాకారంలోని వగపడి వరండా. ఉత్తర గోడపై ఉన్న 157వ రాతి శాసనంలో పవిత్రోత్సవం గురించి వివరంగా ఉంది. పవిత్ర తిరునాల్ వేడుకలో వాడాల్సిన వస్తువులు గురించి కూడా ఈ శాసనంలో ఉంది. ఈ శాసనం -ప్రకారం పవిత్రోత్సవాలు చేయడం సాళువ నరసింహ కాలంలో సాళువ మల్లయ్య దేవరాజు మొదలుపెట్టారు. ఆ తర్వాత 1562 వరకు ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం చేశారు. కానీ.. తర్వాత ఆపేశారు. దానికి కారణం మాత్రం ఎక్కడా పేర్కొన లేదు.

**1962 నుంచి మళ్లీ మొదలుపెట్టారు:**

వైష్ణవ దేవాలయాలలో అనుసరించే ఆచారాలన్నింటినీ ప్రారంభించాలని టీటీడీ సంకల్పించింది. అందుకే 1962లో వార్షిక పవిత్రోత్సవాలను పునరుద్ధరించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం శ్రీవారి పవిత్రోత్సవం నిర్వహిస్తోంది. శ్రావణ మాసంలో ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి ముఖ్యమైన రోజుల్లో నిర్వహించటం సంప్రదాయం.

**అంకురార్పణతో వైదిక క్రతువు:**

పవిత్రోత్సవం ముందు రోజు అంకురార్పణం చేస్తారు. అందులో భాగంగా తొమ్మిది రకాల పవిత్ర విత్తనాలను మట్టి పాత్రల్లో విత్తుతారు. ఈ ఆచారం ఆలయంలో పండుగ ప్రారంభాన్ని సూచిస్తుంది. ఇదే సందర్భంలో మృత్సంగ్రహణ అనే కర్మలో వేదాలు పఠించే అంకురార్పణతో పాటు మృత్సంగ్రహణ ఆచారాలు బ్రహ్మోత్సవ సమయంలో చేసిన వాటికి సమానంగా ఉంటుంది. మృత్సంగ్రహణ కర్మ తర్వాత వేద పారాయణం ప్రారంభమైంది. ముందుగా ప్రధాన కుంభంలో (పవిత్రంలో మొదటిది) విష్ణువు కోసం ఆవాహన (పిలుపు) చేశారు. ఈ ప్రధాన కుంభం చుట్టూ 16 ఇతర కుంభాలు ఉన్నాయి. పఠించబడే వివిధ మంత్రాలు

మత, ఆధ్యాత్మిక శక్తిని కలిగి శబ్ద తరంగాలు ప్రేరేపిస్తాయని నమ్ముతారు. ప్రధాన కుంభాన్ని ముగింపు రోజున ప్రధాన దేవత వద్దకు తీసుకెళ్తారు. వృద్ధి చెందిన ఆధ్యాత్మిక శక్తి మూల విగ్రహానికి (కుంభ అవాహనం) ప్రసారం అవుతుందని నమ్ముతారు.

**మూడు రోజుల కార్యక్రమం:**

ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పవిత్ర ప్రతిష్ఠ చేస్తారు. రెండో రోజు పవిత్ర సమర్పణ. చివరి రోజు పూర్ణాహుతి చేస్తారు. మూడు రోజుల పాటు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో ఉత్సవమూర్తులు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. చివరి రోజు పూర్ణాహుతితో వైదిక క్రతువు ముగిస్తారు.

**పవిత్రాలంటే..:**

పవిత్రాలను తయారు చేయడానికి 20 మూరల పట్టుదారం లేదా 200 మూరల నూలు దారం ఉపయోగిస్తారు. ఈ దారాలకు తెలుపుతో పాటు నలుపు, ఎరుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ, రంగులు అద్దుతారు. ఆలయ మొదటి ప్రాకారంలో ఉన్న వేగపడి వరందాలో ఉత్తరం వైపున రాతి గోడపై పవిత్రోత్సవాల లెక్కలకు సంబంధించిన పురాతన శాసనం లభ్యమైంది. 'పవిత్ర తిరునాల్' పేరిట నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ఉపయోగించిన వస్తువుల జాబితా, వాటి ధరల వివరాలున్నాయి.

**భక్తుల భాగస్వామ్యం:**

పవిత్రోత్సవంలో భక్తులకు భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఆర్జిత సేవగా భక్తులు టికెట్ కొనుగోలు చేసి ఉత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు టీటీడీ బహుమానం. ప్రసాదాలు అందిస్తోంది.

# పేగులు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ 5 రకాల పండ్లు తినండి



జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేయాలంటే..పేగులు ఆరోగ్యంగా ఉండాలి. మరీ పేగులు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి..పేగులు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు, జీర్ణం, గ్యాస్ సంబంధిత సమస్యలు రాకుండా ఉండాలంటే..పేగులు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. మీ పేగుల ఆరోగ్యం, జీర్ణాన్ని మెరుగుపర్చేందుకు ఈ ఐదు రకాల పండ్లను తింటే ఎంతో ఉపయోగంగా ఉంటుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.

**బ్లూబెర్రీ..** ఈ పండ్లలో ఫోలిఫెనాల్స్, ఫైబర్, నేచురల్ కాంపౌండ్స్ ఎక్కువంగా ఉంటాయి. ఇవి తింటే పేగుల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.

**యాపిల్స్..** యాపిల్ పండ్లలో పెక్టిన్ అనే ఫైబర్ రకం ఉంటుంది. ఇది పేగుల్లోని మైక్రోబయోమ్ లకు ప్రోబయోటిక్ లా సహకరిస్తుంది. జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది.

**బొప్పాయి..** పపైన్ అనే ఎంజైమ్ బొప్పాయిలో పుష్కలంగా ఉంటుంది. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. మల బద్ధకం సమస్యను కూడా తగ్గిస్తుంది.

**అరటిపండ్లు..** ఈ పండ్లలో సోలబుల్ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల కదలికలకు తోడ్పడుతుంది.

**కివీ పండ్లు..** ఈ పండ్లలోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి తింటే జీర్ణాన్ని మెరుగుపరుస్తాయి. వీటిలో అక్టినిడైన్ అనే ఎంజైమ్ జీర్ణ వ్యవస్థ పని తీరుకు తోడ్పడుతుంది.

# గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్ లో..స్టూడెంట్స్ రేవ్ పార్టీ..అమ్మాయిలే ఎక్కువ మంది..!



నోయిడా: చదువుకొని ఉన్నతస్థాయికి వెళ్లాల్సిన విద్యార్థులు మత్తుకు బానిస అవుతున్నారు. క్లబ్ పార్టీలు, రేవ్ పార్టీలు అంటూ భవిష్యత్తును మద్యం, డ్రగ్స్ మత్తులో ముంచేస్తున్నారు.గంజాయి, డ్రగ్స్ కు బానిసలవుతూ బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎన్ని అవగాహన సదస్సులు పెట్టినా..పోలీసులు , ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా క్లబ్బులు, రేవ్ పార్టీల్లో డ్రగ్స్ సంస్కృతి మారడం లేదు. తాజాగా నోయిడాలో ఏకంగా గేటటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్ లో కాలేజీ బిల్డింగ్ లోనే రేవ్ పార్టీ చేసుకున్నారు విద్యార్థులు.. మత్తులో మునిగే తేలారు.. వివరాల్లోకి వెళితే..

నోయిడాలోని సూపర్ టెక్ సుపర్ నోవాలో రేవ్ పార్టీని ఛేదించారు యూపీ పోలీసులు. రేవ్ పార్టీలో పాల్గొన్న 35 మంది కాలేజీ విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ పార్టీలో మద్యం, డ్రగ్స్ తీసుకున్నట్లు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. సూపర్ నోవా సొసైటీ నివాసితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి వచ్చింది. డ్రగ్స్ తో పార్టీ స్థానికంగా కలకలం రేపింది.

పార్టీ జరుగుతున్నప్పుడు ఫ్లాట్ నుంచి మద్యం బాటిల్స్ విసిరివేయడంతో సూపర్ టెక్ సూపర్ నోవా నివాసితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రేవ్ పార్టీ బాగోతం బయటికి వచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 35 మంది కాలేజీ విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. పార్టీకోసం ఎంట్రీ ఫీజ్ వసూలు చేసినట్లు గుర్తించారు పోలీసులు. సింగిల్స్ కి రూ. 500లు, జంటలకు రూ.800 వందలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. వాట్సాప్ మేసేజ్ ద్వారా సమాచారం పంపిస్తున్నట్లు గుర్తించారు.

ఐదుగురు నిర్వాహకులతో సహా 35 మంది విద్యార్థులపై కేసు నోమదు చేశారు నోయిడా పోలీసులు. ఘటన స్థలం నుంచి హుక్కా, ఖరీదైన మద్యం స్వాధీనం చేసుకున్నారు.

## 99 మంది కాంగ్రెస్ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని పిల్ దాఖలు




ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టులో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్?లో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీల్లో 99 మందిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ అలహాబాద్ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని ఫతేపూర్ జిల్లాకు చెందిన భారతి దేవి అనే మహిళ దాఖలు చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'ఘర్ ఘర్ గ్యారంటీ స్కీమ్' ప్రకటించిందని.. ఈ స్కీంలో భాగంగా ఓటు వేస్తే ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చడమే కాకుండా ఇతర సౌకర్యాలు కల్పిస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు ప్రజలకు హామీ ఇచ్చారని పిటిషనర్ గుర్తుచేశారు. ఈ స్కీంను ప్రకటించి ఓటర్లను నమ్మబలికి 99 మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఎంపీలుగా గెలుపొంది పార్లమెంట్?కు వెళ్లారని, ఆ 99 మందిని అనర్హులుగా ప్రకటించాలని పిటిషనర్ కోరారు. 'ఘర్ ఘర్ గ్యారంటీ స్కీమ్' ప్రకటించి ఓటర్లకు డబ్బు ఆశచూపడమంటే.. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951ని ఉల్లంఘించడమేనని ప్రజాహిత వ్యాజ్యంలో పిటిషనర్ చెప్పుకొచ్చారు.'ఘర్ ఘర్ గ్యారంటీ స్కీమ్'లో భాగంగా ఓటర్లను వంచించడానికి గ్యారంటీ కార్డ్స్ కూడా పంచారని తెలిపారు. ఎన్నికల సంఘం పారదర్శకతను దెబ్బతీసేలా ఈ స్కీంను ప్రకటించి.. ఓటర్లను నమ్మించి ఓట్లు దక్కించుకున్న 99 మంది కాంగ్రెస్ ఎంపీలను అనర్హులుగా ప్రకటించాలని పిటిషనర్ భారతి దేవి అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అంతేకాదు.. 99 మంది ఎంపీలపై క్రిమినల్ చర్యలకు ఆదేశించాలని పిటిషనర్ కోరారు. ఇంత జరుగుతున్నా కేంద్ర ఎన్నికల సంఘం అలసత్వంగా వ్యవహరించిందని ఈసీ తీరును కూడా ఆమె తప్పుబట్టారు. సెక్షన్ 16%ూ%, ఎలక్షన్ సింబల్స్ ఆర్డర్ 1968 ప్రకారం కాంగ్రెస్ పార్టీకి రాజకీయ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని పిటిషనర్ ప్రజాహిత్య వ్యాజ్యంలో కోరారు. ఈ ప్రజాహిత్య వ్యాజ్యంపై అలహాబాద్ హైకోర్టు ఎలా స్పందిస్తుందనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

## కాలిఫోర్నియా:ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్ రామ్‌చరణ్‌తో సీఎం రేవంత్



కాలిఫోర్నియాలో జరిగిన బిజినెస్ కాన్ఫరెన్స్ లో ప్రపంచ ప్రముఖ బిజినెస్ కన్సల్టెంట్, ప్రొ.రామ్ చరణ్ తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ప్రపంచ వ్యాపార ఆలోచనలు , ధోరణులను రూపొందించడంలో టాప్ కంపెనీలు, సీఈవోలు, బోర్డులతో కలిసి పనిచేసిన 40 సంవత్సరాల సుదర్ఘ అనుభవం ఉన్న రామ్ చరణ్.. తెలంగాణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రణాళికలపట్ల ఎంతో ఆసక్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అమెరికాలో కీలక ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, టయోటా, బ్యాంక్ ఆఫ్ అమెరికా, కీ బ్యాంక్, నోవార్టిస్, యిల్డిజ్ హోల్డింగ్స్, UST గ్లోబల్, ఫాస్ట్ రిటైలింగ్ మ్యాట్రిక్స్‌తో సహా ప్రపంచంలోని అగ్రశ్రేణి సంస్థలతో ఆచరణాత్మక అనుభవం, సంక్లిష్టతను తగ్గించడంలో ప్రసిద్ధి చెందిన ప్రొఫెసర్ రామ్.. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారం, ధోరణలు అమలు చేయడానికి మాకు అనేక ఆసక్తికరమైన ఆలోచనలను అందించారని చెప్పారు. ప్రొ. రామ్ చరణ్ ను హైదరాబాద్ కు రావాలని..తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆహ్వానించినట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా.. కూల్చివేతల్లో ఎమ్మెల్యే ఇల్లు



హైదరాబాద్: జీహెచ్ ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా యంత్రాంగం కొరడా ఝులిపిస్తోంది. చెరువులు, రోడ్లు , వీధులను ఆక్రమించి నిర్మించిన ఇళ్లు, ఇతర నిర్మాణాలను తొలగిస్తున్నారు. శివరాంపల్లి, చందానగర్, హఫీజ్ పేట్ ప్రాంతాల్లో శనివారం ఆగస్టు 10, 2024న తెల్లవారు జామునుంచే అక్రమ నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించారు. భారీ బందోబస్సు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఈ ప్రాంతాల్లో మొత్తం 50 అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు హైడ్రా అధికారులు. కూల్చివేసిన అక్రమ నిర్మాణాల్లో బహదూర్ పురా ఎమ్మెల్యే ముబిన్ కు సంబంధించిన భవనాలు కూడా ఉన్నట్లు గుర్తించారు. కూల్చివేతలు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.

చందానగర్ సర్కిల్ హఫీజ్ పేట్ డివిజన్ వైశాలినగర్ లోని ఈర్ల చెరువు బఫర్ జోన్ నిర్మించిన మూడు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. స్థానికులనుంచి వచ్చిన ఫిర్యాదులతో ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి లో 18 ఎకరాల చెరువు లో కబ్జా కు గురైన 5 ఎకరాలలో నిర్మించిన అక్రమ కట్టడాలను కుల్చుతున్న అధికారులను అడ్డుకున్నారు బహదూర్ పుర ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఉదయం నుండి కూల్చివేతలు కొనసాగుతున్నాయి.కూల్చి వేతల విషయం తెలుసుకున్న బహదూర్ పురా ఎంఎల్ఏ మహమ్మద్ ముబెన్ అక్కడికి చేరుకోవటం అక్కడ ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండ దానికి పోలీసులు ఎంఎల్ఏ నీ అదుపు లోకి తీసుకొని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశం పేట్ పోలీస్ స్టేషన్ కి తరలించారు పోలీస్ అధికారులు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్ పెట్టింది. గత ఐదేళ్లు పార్టీ నేతలు పని చేసిన విధానం, ఎన్నికల్లో గెలుపు కోసం చేసిన పనులు, భవిష్యత్ అవసరాలు, ఇలా చాలా అంశాలను బేరీజు వేసుకొని ఈ పోస్టులు భర్తీకి కసరత్తు చేస్తోంది. మరో వారం పదిరోజుల్లో ఈ జాబితాపై క్లారిటీ రానున్నట్టు సమాచారం. పార్టీలో ఎవరికి ఏ నామినేటెడ్ పోస్టు వస్తుందనే విషయం పక్కన పెడితే... అసలు కూటమి పార్టీల మధ్య సర్దుబాటు మెయిన్ టాస్క్‌గా ఉంది. కూటమి ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఎన్ని విమర్శలు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రత్యర్థులు ఎంతలా కవ్వించినా కూటమి నేతలు ఎక్కడా గీత దాటకుండా పని చేస్తూ వచ్చారు. ఇకపై కూడా అలానే ఉండాలన్న ఆలోచనతో ఉన్నారు. సీట్ల సర్దుబాటు నుంచి మంత్రి వర్గ విస్తరణ వరకు అన్ని విషయాల్లో సామరస్యపూరకంగా ప్రక్రియ పూర్తి చేశారు. ఇప్పటి వరకు చేసిందంతా కూడా కీలకమైన నేతల మధ్య పదవీ పంపకాలు కాబట్టి అంతా సర్దుబాటు చేసుకున్నారు. కానీ ఇప్పుడు ఈ నామినేటెడ్ పోస్టు భర్తీ పార్టీలో చాలా కీలకం. భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసుకోవాడనికి ఇదో వేదికగా ఉపయోగపడుతుంది. అందుకే దీని కోసం అన్ని పార్టీల నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తుంటారు. అధికారంలో తమ పార్టీ ఉంటే ఏదో ఒక నామినేటెడ్ పదవి తెచ్చుకుంటే భవిష్యత్ లీడర్‌గా ఎదగవచ్చని ఆశపడుతుంటారు. అలాంటి ఆశలు ఉన్న నేతలు వేలల్లో ఉంటారు. కానీ నామినేటెడ్ పదువులు మాత్రం చాలా తక్కువగానే ఉంటాయి. ఒకే పార్టీ అధికారంలో ఉంటే మాత్రం అన్నీ ఒకే పార్టీకి వస్తాయి. కాబట్టి అక్కడ సమస్య ఉండదు. కానీ ఏపీలో పరిస్థితి పూర్తిగా భిన్నం. ఇక్కడ మూడు పార్టీలతో కలిసిన కూటమి అధికారంలో ఉంది. అందుకే ఇక్కడ నామినేటెడ్ పదవుల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎక్కువ సీట్లు గెలుచుకున్న టీడీపీకి అధిక భాగం దక్కనున్నాయి. తర్వాత జనసేనకు ప్రయార్టీ ఉంటుంది. అనంతరం బీజేపీ నేతలకు ఇస్తారు. అయితే అది ఏ నిష్పత్తిలో ఉండాలనేది అసలు మేటర్. దీని కోసం మూడు పార్టీల అగ్రనేతలు ఓ ఫార్ములా ఆలోచించారని సమాచారం అందుతోంది. ఎక్కువ సీట్లు ఉన్న టీడీపీకి 60 శాతం వరకు నామినేటెడ్ పదువులు ఇవ్వాలని తర్వాత జనసేనకు 25 శాతం, బీజేపీకి 15 శాతం పదవులు కట్టబెట్టాలని ఆలోచన చేస్తున్నారని ప్రచారం నడుస్తోంది. అలాంటిదేమీ లేదని టీడీపీ నుంచి అందుతున్న సమాచారం. బీజేపీ, జనసేనకు 20 శాతం వరకు మాత్రమే పదవులు ఇస్తారని అంటున్నారు. పోటీ చేసిన సీట్ల ప్రకారమే ఈ పంపిణీ ఉంటుందని అంటున్నారు. మరో వారం పదిరోజుల్లోనే వీటన్నింటిపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. అప్పటి వరకు ఎవరికి నచ్చిన నెంబర్ వాళ్లు చెబుతుంటారని వాటిని నమ్మొద్దని కేడర్‌కు సూచిస్తున్నారు. టీడీపీ అధినేత మాత్రం ఎంత శాతం తమకు దక్కినా వాటిలో పార్టీకి ఆయా నేతలు చేసిన పనితీరు ఆధారంగానే పదవులు ఇవ్వాలని భావిస్తున్నారట. ఇప్పటికే దీనిపై కసరత్తు ప్రారంభించారని వివిధ మార్గాల్లో సమాచారం తెప్పించుకుంటున్నారని ఆయా ప్రాంతాల్లో కేడర్ అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నారని అంటున్నారు. ఆ ప్రాంతాల్లో పార్టీ కోసం ఎవరు ఎలా కష్టపడ్డారు... ఎవరికి ఎలాంటి పదవి ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందనే విధంగా అభిప్రాయప సేకరణ జరుగుతోందట. వీలైనన్ని మార్గాల్లో రిపోర్ట్స్ తెప్పించుకుంటున్నారని అంటున్నారు. గత ఎన్నికల్లో ఈ మార్గాల ద్వారానే సమాచారం తెప్పించుకొని ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎంపిక చేశారు. విజయం సాధించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీని అనుసరిస్తున్నారు చంద్రబాబు నామినేటెడ్ పదవుల భర్తీ కోసం రాష్ట్ర స్థాయి లీడర్ నుంచి క్షేత్రస్థాయిలో పని చేసే కేడర్ వరకు అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నారట. అదే టైంలో కూటమి నేతలతో కూడా మాట్లాడుతున్నారని తెలుస్తోంది. పని తీరుతోపాటు ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ పోస్టుల భర్తీ ఒకేసారి కాకుండా విడతల వారీగా చేపట్టాలని ఆలోచన చేస్తున్నారు. మొత్తానికి ప్రక్రియను మాత్రం వారం పదిరోజుల్లో ప్రారంభించాలని చూస్తున్నారు.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40-50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా పలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.

# యాశిక అందాల దాడి తట్టుకోగలమా



సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది

**హైదరాబాద్ పెన్ పవర్:** బుల్లితెర -వెండి తెర నటి యాషిక ఆనంద్ సుపరిచితమే. అమ్మడు రెండు చోట్లా దున్నేస్తుంది. సినిమాలు సినిమాలే...సీరియల్స్ సీరియల్సే అంటూ రెండు చేతులా సంపాదనే. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో చాలా సినిమాలున్నాయి. అలాగని సోషల్ మీడియాని లైట్ తీసుకోలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో యువతని ఆకర్షిస్తునే ఉంది. ఇన్ స్టా వేదికగా గ్లామర్ పరంగా తనదైన ముద్ర ఎప్పుడో వేసింది.

ఇప్పటికీ వేస్తూనే ఉంది. యాషిక నుంచి ఎలాంటి ఫోటో లీకైనా! లక్షల్లో వ్యూస్ రావాల్సిందే. ఆ రేంజ్ లో ఒంపుసొంపులతో అదరగొడుతుంది. తాజాగా మరో టెం...గ్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు వర్ణం డిజైన్ లో సెగలు పుట్టించే ఫోటోతో కుర్రాళ్లని కవ్వించేస్తుంది. అమ్మడి చబ్బీ ఫోజుకి అంతా ఫిదా అవతున్నారు. యశిక ముస్తాబైన విధానం.. నెక్ పై పూసల దండ..చేతికి ఎంపిక చేసుకున్న గాజులు అమ్మడిని మరింత అందంగా తీర్చిదిద్దాయి.

ప్రస్తుతం ఈ ఫోటో అంతార్జాలంలో వైరల్ గా మారింది. యశిక బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. అమ్మడికి కోలీవుడ్ నుంచే వీరాభిమానులున్నారకుంటే పొరబడినట్లే..అంతకు మించిన ఫాలోయింగ్ టాలీవుడ్ లోనూ ఉంది. బ్యూటీ %--%నోటా%--% సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాలేదు.

ప్రస్తుతం కోలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉంది. ఏడేళ్ల కెరీర్ లో ఏన్నడు లేనంత బిజీగా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆరు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. కొత్త ప్రాజెక్ట్ లు లైన్ లోకి తెస్తోంది. ఛాన్స్ ఇస్తే మళ్లీ టాలీవుడ్ లో కి కంబ్యాక్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆ ఛాన్స్ మాత్రం రావడం లేదు.



# చిట్టి గౌనులో సుహానా హొయలు



**హైదరాబాద్ పెన్ పవర్:** జోయా అక్తర్ 'ది ఆర్చీస్' నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగుకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇందులో నటించిన నటవారసులు సుహానాఖాన్-ఖుషీ కపూర్-అగస్త్య నందా తదితరులు ప్రమోషన్స్ అదరగొడుతున్నారు. ఇప్పటికే సుహానా ఖాన్ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. ఖాన్ డాటర్ ఇంటర్వ్యూల్లో ఎంతో తెలివిగా మాట్లాడుతోంది. ఆలియా భట్ లాంటి ఇమేజ్ ఉన్న స్టార్ ని పొగిడేసి మీడియా అటెన్షన్ ని తనవైపునకు తిప్పేసుకుంది. రకరకాల కారణాలతో ది ఆర్చీస్ కి ప్రమోషన్ తగ్గకుండా చేయడంలో సుహానా పెద్ద సక్సెసైంది.

ఇంతలోనే ఇప్పుడు సుహానా కొత్త ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. డార్క్ నేవీ బ్లూ మిడ్డీలో సుహానా అమాంతం హీట్ పెంచేసింది. చిట్టి గౌనులో సుహానా థై సొగసుల ఎలివేషన్ యువతరంలో చర్చగా మారింది. ది ఆర్చీస్ లో తన పాత్ర ప్రవర్తనకు తగ్గట్టుగానే, విభిన్నమైన టీనేజ్ టెంప్టేషన్ దుస్తులను ఫోటోషూట్ల కోసం సుహానా ఎంపిక చేసుకుంటోంది. గ్లామర్ ఎలివేషన్ కి ఆస్కారం ఉన్న అల్ట్రా మోడ్రన్ ఔట్ ఫిట్ లోను సుహానా ఎంతో సౌకర్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయగా గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నెమ్మదిగా ఎలా దూసుకెళ్లాలో నేర్చేసుకుంటోంది. ప్రస్తుతం సుహానా మిడీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. జోయా అక్తర్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సుహానా ఖాన్, వేదంగ్ రైనా, ఖుషీ కపూర్, అగస్త్య నందా, డాట్, యువరాజ్ మెండా, మిహిర్ అహుజా ఇటీవల ప్రమోషన్స్ కోసం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ యువతరం నటీనటులు సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ప్రమోషన్స్ సాగిస్తున్నారు. టీవీ చానెళ్ల లైవ్ లు, న్యూస్ పేపర్ల ఇంటర్వ్యూలకు అనుకూలంగా ఉన్నారు. ఇక ది ఆర్చీస్ తోనే సుహానా ఖాన్, వేదాంత్ గాయకులుగా అరంగేట్రం చేయడం చర్చనీయాంశంగా మారింది.

**అతడితో ప్రేమలో పడిందా?**

ది ఆర్చీస్ నెట్ ఫ్లిక్స్ సిరీస్ లో నటిస్తున్న క్రమంలో కోస్టార్ అగస్త్య నందాతో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ ఎంతో సన్నిహితంగా మెలగడం రకరకాల చర్చలకు తావిచ్చింది. అగస్త్య-సుహానా జంట ప్రేమించుకుంటున్నారని ఇద్దరూ ఒకరిని విడికి ఒకరు ఉండలేకపోతున్నారని, ఈ ఇద్దరి ప్రేమాయణం ఇంట్లో కూడా తెలుసు, కాబట్టి వారికి కూడా ఇష్టమేనని కూడా ప్రచారం సాగింది. అయితే ఈ జంట ఇతర జంటల్లానే తమ ప్రేమాయణాన్ని అంగీకరించలేదు. అలాగని తిరస్కరంచనూ లేదు.



నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం